# ఏది నిజం? ★

రచన: శ్రీ బచ్చు వీర్రాజు.

నేను యిల్లు వదిలి దగ్గర, దగ్గరగా పది సంవత్సరాలు కావచ్చింది. మావాళ్ళతో మాట పట్టింపువచ్చి యిల్లు వదిలేసాను. అలా వదిలేసి ఎన్నోవూళ్ళు తిరిగి చివరికి "ఫరీదాబాద్" చేరి అక్కడ స్థిరపడ్డాను.

ఈ మధ్యలో మావాళ్ళ సంగతి నాకుగాని, నా సంగతి మావాళ్ళకుగాని తెలియలేదు.

ఎందుకనో ఈ మధ్య నా మనసు మావూరి వైపు లాగెయ్యడం నాకే వింత అనిపిస్తోంది.

నేను పనిచేస్తున్న "ఎస్కార్ట్స్" కంపెనీలో, అసిస్టెంట్ మేనేజర్‌గా నా కెంతో పేరు, ప్రఖ్యాతులున్నా, జీవితం ఎంతో ప్రశాంతంగా గడిచిపోతున్నా, ఏమిటో నా అన్నవాళ్ళకు ఎంతో దూరంగా యిలా బ్రతకడం ఎందుకనో నాకీ మధ్య రుచించడం మానేసింది.

వచ్చేనెల జనరల్ మేనేజర్‌కి చెప్పి, ఓ నెల సెలవుపై మావూరు వెళ్ళిరావాలని గట్టిగా నిర్ణయించుకొన్నాను.

* * *

ఆ రోజు రానేవచ్చింది. అతికష్టంమీద సెలవు గ్రాంట్ చేయించుకొని, ఆ రోజే రాత్రి "ఎక్స్‌ప్రెస్"కు బయలుదేరాను.

ముందుగా, ఓసారి మా తాతయ్యగారి వూరు వెళ్ళి, వారి ఆశీర్వాదం పొంది రావాలనుకొన్నాను. ఎందుకంటే యించుమించు నా బాల్యమంతా అక్కడే గడిచింది. నిజానికి మా తాతయ్య, అమ్మమ్మగార్లు దైవస్వరూపులు. అభిమానానికి మారుపేరు. ఆ చుట్టుప్రక్కల ఆ దంపతులకు గల పేరు వర్ణనాతీతం. అందుకనే నాకు వాళ్ళన్నా, ఆ వూరన్నా అంత మక్కువ.

* * *

నేను దిగవలసిన స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ ఆగింది. నెమ్మదిగా బ్రీఫ్ కేస్ తీసుకొని బస్ స్టాండ్ వైపుకు దారితీసాను.

"బస్" రెడీగావుంది. ఎక్కి టిక్కెట్ తీసుకొని ఓ ప్రక్కగా కూర్చున్నాను. ఓ సారి టైమ్ చూసాను. రాత్రి ఎనిమిది గంటలయ్యింది. బస్ పరుగెడుతోంది.

సరిగ్గా రాత్రి పదయ్యేసరికి, బస్ మా తాతయ్యగారివూరు "గూటాల" చేరింది. నెమ్మదిగా బస్‌దిగి వూరివైపు నడవడం మొదలు పెట్టాను.

అది ఏజెన్సీ ప్రాంతపు వూరుకాబట్టి చీకటి పడితే సందడి అనేది కనబడదు. ఆ వూరంతా

---

హించే భాగ్యం కలగటం నా జీవితంలో మరువరాని మధురమైన సంఘటన అని అన్నారు రవి.

ఆనాడు 'గోపి' హిందీ చిత్రం షూటింగ్‌ను తిలకించిన సందర్భంలో దర్శకత్వంపై నాలో కలిగిన అభిలాషను 'రక్తబంధం' చిత్రంతో ఫలింపజేసిన రీనో ఫిలింస్ నిర్మాతలు శ్రీ శీరం లక్ష్మణరావు, యస్. విజయలక్ష్మి, పి. యస్. కృష్ణ గారలకు, తనను నిండు మనస్సుతో ఆశీర్వదించి - ప్రోత్సహించిన శ్రీ బి. విఠల ఆచార్య గారికి, తొలి ప్రయత్నంలో సహకరించిన తారలకు, టెక్నీషియన్లకు, శ్రేయోభిలాషులకు, యికపై తన భవిష్యత్‌ను ఆదరించి, ప్రోత్సహించవలసిన సినీ ప్రేక్షక మహాశయులకు తన నిండు కృతజ్ఞతాంజలులు తెలుపుకుంటున్నారు. యువదర్శకుడు అలూరి రవి దర్శకత్వంలో ప్రజాదరణ పొందే పెక్కు అత్యుత్తమ చిత్రాలు రావాలని ఆశిద్దాం.

కలిపి మహావుంటే ఓ ముప్పై గడప దాకా వుండవచ్చు. అందులో మా తాతయ్యగారిల్లు, విడిగా ఓ తోటలో మధ్య "బంగాళా" మాదిరిగా వుంటుంది. ఆ భవనం యొక్క అందం, తోటయొక్క అందంతో పోటీ పడిందా అన్నట్లు వుంటుంది.

ఒక్కసారి ఆగాను. ఎక్కడా అలికిడి లేదు. అంతా చీకటి మయం. నెమ్మదిగా "లైటర్" తీసి సిగరెట్ ముట్టించాను. ఆ లైటర్ వెలుగులో, ఓసారి ఆ భవంతివైపు చూసి, వీది గుమ్మం తలుపు తట్టి ప్రక్కనే నిలబడ్డాను. ఎందుకనో, ఆ భవన మంతా పాడుబడి పోయినట్లు, సాలెగూళ్ళతో, దుమ్ముతో నింప బడివుంది.

యింతలో, నెమ్మదిగా తలుపు తెరుచుకొంది, లోపలకు అడుగు బెట్టాను, అమ్మమ్మా అనిపిలుస్తూ.

ఓ చేత్తో లాంతరు పట్టుకొని "రారా! బాబూ! అంటూ అమ్మమ్మ నవ్వుతూ ఎదురై లోపలకు చెయ్యిపట్టుకొని తీసుకు వెళ్ళింది.

లోపలి వాతావరణం నాకదోలా అనిపిస్తున్నా అమ్మమ్మ ఆప్యాయత నన్ను ఏమీ మాట్లాడ నివ్వడం లేదు.

మా అలికిడి విన్న వెంటనే, గదిలో నుండి, మంచంమీద నుంచి లేచి మా తాతయ్య నాకెదురువచ్చి ఒక్కసారి నన్ను కౌగలించుకొన్నారు. అభిమానంతో ఒక్కసారి నాకళ్ళు చెమర్చాయి.

అమ్మమ్మ గబ, గబా పీటవేసి, కంచం అందుకొని అన్నానికి ఏర్పాట్లు చెయ్యసాగింది. ఆకలి బాగా వుందేమో వెంటనే అన్నంలో కుస్తీకి పాల్పడ్డాను.

భోజనం ముగించి, వాళ్ళతో ఓ రెండు గంటల సేపు పిచ్చాపాటీ మాట్లాడి, తిరిగి తెల్లవారు జామునే వెళ్ళిపోవాలని నిద్రలోనికి జారిపోయాను.

♦ ♦ ♦

తిరిగి లేచేసరికి, తెల్లవారు జాము నాలుగు గంటలయ్యింది. గబ, గబా తెముల్చుకొని, ఆ దంపతుల ఆశీర్వాదం తీసుకొని మళ్ళీ తిరుగు ప్రయాణంలో వస్తానని చెప్పి, రోడ్డు మీదకు ప్రవేశించాను. ఆ యిద్దరూ నవ్వుతూ, నా చేతిలో ఓ వందరూపాయల కాగితం వుంచుతూ, వీడ్కోలు చెప్పారు.

♦ ♦ ♦

నా రాక మా యింట్లో వాళ్ళందరికీ అంతులేని ఆశ్చర్యాన్నీ, ఆనందాన్నీ కలిగించింది. నాలుగువైపులా నన్ను చుట్టుముట్టి ప్రశ్నలతో వేధించడం మొదలుపెట్టారు.

నవ్వుతూ అందరి సందేహాలనూ తీర్చసాగాను. ఒక్కసారి ఆగి, రాత్రి వెళ్ళి తాతయ్యగార్నీ, అమ్మమ్మగార్నీ చూసి వచ్చినసంగతీ, వాళ్ళ అభిమానం సంగతీ మావాళ్ళతో చెప్పాను.

అంతే! నా మాటలు వింటూ అంతా ఒక్కసారిగా బిగుసుకు పోవడం మొదలు పెట్టారు. నాకు మతి పోయినట్లైంది, "ఏమైందమ్మా మీ అందరికీ?" అని మా అమ్మను ప్రశ్నించాను.

దానికి నెమ్మదిగా ఓ ప్రక్కనుంచి, మా నాన్నగారు, నాయనమ్మగారూ కలిసి "యింకెక్కడి తాతయ్య, అమ్మమ్మలురా? వాళ్ళిద్దరూ యించుమించు చచ్చిపోయి అయిదేళ్ళు కావస్తోంది..." వాళ్ళింకా ఏదో చెబుతున్నారు.

నాకు పిచ్చెక్కినట్లైంది. ఒక్కసారి దభీమని సోఫాలో కూలబడ్డాను. నా జేబులోని వంద రూపాయల నోటు అలాగేవుంది!